بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 30.09.2022 (Telugu)**

# ప్రతి విజయ సంకేతము మనలో ఒక విప్లవము సృష్టించవలెను, ఈ రోజు మనలో, మన పిల్లలో, మన తరాలలో కూడ ఒక ఆధ్యాత్మిక విప్లవము సృష్టించునది కావలెనని ప్రతిజ్ఞ చేయండి

## హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 30.09.2022 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

**అష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహు లా షరీకలహు వ అష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజు బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్ - బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం - అల్ హమ్‌దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం - మాలికి యౌమిద్దీన్ - ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్ - ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ - సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం ఘైరిల్ మఘ్‌జూబి అలైహిం వలజ్జాల్లీన్. (ఆమీన్)**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. మస్జిద్ జాయిన్ ప్రారంభోత్సవము కొరకు నేడు మీరు ఇక్కడ సమావేశమైనారు. జమాఅత్ చరిత్రలో ఒక విశిష్ట చరిత్ర కలిగి వున్న నగరములో ఈ మస్జిద్‌ను నిర్మించుటకు అల్లాహ్ తఆలా అహ్మదియ్య జమాఅత్ అమెరికాను అనుగ్రహించెను.

ఈ నగరమును ఒక బూటకపు దావాదారుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో తప్పుడు భాషను వినియోగించడం, అనంతరం అతని మరణము, ఈ నగరములో జమాఅత్ స్థాపించబడుట వలన అల్లాహ్ తఆలాకు ప్రతి అహ్మది కృతజ్ఞతలు తెలుపవలెను. ఇందుకు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము ప్రకారము ఈ నగర ప్రజలకు కూడ మేము కృతజ్ఞతలు తెలుపు తున్నాము. మొదట్లో మస్జిద్ నిర్మాణమును వ్యతిరేకిస్తు కౌన్సిల్ నిరాకరించెను. కాని ప్రజలు మన పక్షమున నిలిచి మస్జిద్ నిర్మాణము కొరకు అనుమతివ్వాలని కౌన్సిల్‌పై తిరుగలేని ఒత్తిడి తెచ్చిరి. ఈ మస్జిద్ నిర్మాణమునకు అనుగ్రహించిన అల్లాహ్‌కు కృతజ్ఞత తెలుపవలెను. ఈ విధంగా అహ్మదీయుల మైన మన కొరకు ఇది కేవలం కృతజ్ఞత తెలుపునది కాక చాలా అధికంగా కృతజ్ఞతలు తెలుపవలసిన రోజు. మస్జిద్ నిర్మాణముతో పాటు ఈ కాలపు ఇమామ్, హజ్రత్ ముహమ్మద్ సల్లం నిజమైన అభిమాని సత్యపు సజీవమైన సంకేతము.

ఇది వాగ్దానములు పూర్తి అయ్యే దృశ్యము కాకుంటే మరేమిటి? నేటికి 120 సం॥ల క్రితం అల్లాహ్ తఆలాతో సమాచారము పొంది ఇస్లాం శత్రువు అయిన ఒక బూటకపు దావాదురని వినాశనపు భవిష్యవాణి వారు (అ) చేసిరి. క్రైస్తవ మతము స్వీకరించనిదే ఏ ముస్లిం ఈ నగరములో ప్రవేశించలేడని అతడు ప్రకటించి వుండెను. అదే నగరములో మస్జిద్ నిర్మించు అనుగ్రహము అల్లాహ్ తఆలా జమాఅత్‌కు అందించెను. ఇవి అల్లాహ్ తఆలా పనులు. ఒక వందల కోట్ల ఒక ధనికుడు, ప్రాపంచిక వైభవము, వైడూర్యము కలిగిన వ్యక్తిని అల్లాహ్ తఆలా అసత్యుడని నిరూపించి నాశనము చేసెను. ఇస్లాం పునర్వైభవము గురించి పంజాబ్ (భారత్) లోని ఒక కుగ్రామ నివాసి అయిన తన అవతారపురుషుని ప్రకటనను ప్రపంచములోని 220 దేశములలో మారుమోగేటట్లు అల్లాహ్ చేసెను.

ఇంతటితో మన బాధ్యత ముగిసిందా? అమెరికాలోని ఒక చిన్న నగరములో మనము మస్జిద్ నిర్మించుకున్నాము, జమాఅత్‌కు ప్రగతి లభించినది! సరిపోతుందా? అల్లాహ్ తఆలా హజ్రత్ మసీహ్

మౌవూద్ అలైహిస్సలాం కొరకు మొత్తం ప్రపంచమును ప్రచార మైదానముగా మార్చెను. మనము ప్రతి చిన్న నగరము, పెద్ద నగరము, దేశములను హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించేలా చేయవలసి వున్నది. మనము మన వనరులను చూచినచో ఇది చాలా విశాలమైన పనిగా కనిపిస్తుంది. అయినను అల్లాహ్ తఆలా ఈ పని మనకు అప్పగించెను. ఇందుకు అల్లాహ్ తఆలా కూడ వారి (అ)తో వాగ్దానము చేసెను. చేయబడుతున్న పనులన్ని మన సామాన్య కృషి మాత్రమే. దీనికి తోడు వాస్తవానికి దుఆల అవసరమున్నది. దుఆలతో పనులు పూర్తి అగును. కనుక ఈ విషయమును మనము సదా గుర్తుంచుకోవలెను.

మస్జిదులలో ప్రజలు ప్రార్థన చేయుటకు గుమికూడాలని అవి నిర్మించబడుతున్నాయి. ఐదు పూటలు అల్లాహ్ తఆలా ఆస్థానములో హాజరు కావలెను. జుమాలలో క్రమం తప్పకుండా రావలెను. ప్రాపంచిక తలుకు బెలుకు, పనులలో పడి తమ ప్రార్థనలను మరచిపోకూడదు. మనము మన ప్రార్థనను విస్మరించినచో ఈ మస్జిద్ నిర్మించుట ఒక భవనము నిలుపుట మాత్రమే అగును. ఇక్కడ ముస్లిముల ఒక మస్జిద్ నిర్మించబడినది కాని మా కర్మలు అల్లాహ్ తఆలా దృష్టిలో ఆమోదయోగ్యము కానందున ఈ మస్జిద్ శుభములతో లబ్ది పొందువారము లేదా మేము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సహాయకులలో చేరలేకపోతున్నామని ప్రపంచమునకు మనము తెలిపినవారమగుదుము. వరుసగా దుఆలతో నా సహాయకులుగా మారండని వారు (అ) తెలిపారు. తద్వారా మనము అల్లాహ్ తఆలా శుభములను అతి త్వరగా పూర్తి అగుతున్నట్లు చూడగలము.

ఆమోదిత దుఆల కొరకు ప్రార్థనలను తమ జీవితములోని భాగముగా చేసుకొనుట నేడు మనలోని ప్రతి ఒక్కరి కర్తవ్యము. తమ పిల్లలకు కూడ ప్రార్థనను అలవాటు చేయండి. అల్లాహ్ తఆలా సూచించిన విధంగా తమ నమాజులను తీర్చిదిద్దుతు సలుపవలెను. స్వచ్ఛతతో అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లవలెను. అతనితో మరిన్ని విజయముల అనుగ్రహమును యాచించండి. మనలోని ఇవన్ని లభించిన వారు, అనంతరం అల్లాహ్ తఆలా శుభముల వర్షమును కురుస్తున్నట్లు చూసినవారు ఎంతో అదృష్టవంతులు. మనము మన ప్రార్థనల ప్రమాణమును పెంచుకోవలెను, ధర్మమునకు ప్రపాంచికముపై ప్రాధాన్యతనివ్వవలెను, తద్వారా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అల్లాహ్ తఆలా చేసిన వాగ్దానములు పూర్తి అగుతున్నట్లు మనము మన జీవితములలో చూడగలము.

అల్లాహ్ తఆలా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇస్లాం విజయ వాగ్దానము చేసినను బదర్ యుద్ధము సందర్భమున వారి సల్లం దుఃఖము, వినయము, భక్తి, భయము, దుఆలు గొప్ప స్థాయికి చేరి వుండెను. దీని గురించి హజ్రత్ అబూబకర్ (రజి) అడిగినప్పుడు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అల్లాహ్ తఆలా స్వయంభువు. విజయములలో కూడ రహస్య షరతులు వుంటాయి, కావున అతి వినయంతో అల్లాహ్ తఆలాతో అతని సహాయము యాచించుట నా బాధ్యత. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. అల్లాహ్‌లో లీనమైన వారి సల్లం దుఆల ఫలితమే ఈ విప్లవమును సృష్టించెను. నేడు కూడ అల్లాహ్‌లో లీనమైన వారి సల్లం నిజమైన దాసుని దుఆలే తమ నిర్ణీత కాలములో కార్యరూపం దాల్చి ప్రపంచమును వారి సల్లం పాదాల క్రింద తెచ్చును. కాని నా అనుచరులు తమ దుఆలు, ఆచరణతో నాకు సహకరించగలరని వారు సల్లం సూచించిరి.

నేడు మనము ఈ మస్జిద్‌లో కూర్చొని దీనిని ప్రారంభిస్తున్నాము, దీని పేరు కూడ ఫత్‌హె అజీమ్ (అఖండ విజయము) మస్జిద్ అని పెట్టబడెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం

దైవవాణి, భవిష్యవాణి ఆధారంగానే ఈ పేరు పెట్టబడెను. వారు (అ) అల్లాహ్ తఆలాతో తెలుసుకొని డూయి వినాశనము గురించి భవిష్యవాణి చేసి, ఇట్లనిరి. అద్భుత విజయముతో కూడిన ఈ సంకేతము త్వరలోనే బహిర్గతమగును. 15, 20 రోజులలోనే అల్లాహ్ తఆలా అతణ్ణి అవమానముతో నాశనము చేయగా ప్రపంచము చూసెను. అతని వినాశన సంకేతము గురించి అల్లాహ్ తఆలాతో సమాచారము పొందిన తర్వాత వారు (అ) దానిని అఖండ విజయముగా నిర్ణయించారు. నేడు దాని కంటే ముందుగు అడుగు వేస్తూ మనము ఈ నగరములో ఈ మస్జిద్‌ను ప్రారంభిస్తున్నాము. వారి (అ) భవిష్యవాణి ఒక భాగమును మనము 115 సం॥ల క్రితం పూర్తి అయినట్లు చూశాము. దాని ముందడుగు నేడు పూర్తి అగుతున్నట్లు మనము చూస్తున్నాము.

అనంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా అప్పటి ప్రాపంచిక పత్రికలు ఏ విధంగా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఛ్యాలంజ్‌ను తమ పత్రికలలో ప్రచురించెనో, అనంతరం అతని మరణము గురించి వార్త అందించుట గురించి తెలిపి ఇట్లనిరి. ఈ దైవ సంకేతమును ప్రపంచము అంగీకరించెను. ఇలాగే సండే బూస్టన్ తన సంచిక 23 జూన్ 1907లో వారి (అ) పరిచయం, ప్రకటన, ఛ్యాలంజ్, డూయి నిరాశతో కూడిన మరణము గురించి ప్రచురించెను. ఆయా వివరములను తెలుపుతు హుజూర్ ఇట్లనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం లక్ష్యము చాలా విశాలమైనది, ఇదొక స్థావరంలోని ఒక చోట లభించిన విజయ ప్రస్తావన, మనము మొత్తం ప్రపంచమును హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పాదాల నీడన చేర్చినప్పుడే మనకు నిజమైన ఆనందము కలుగును. ఇందుకు మనము ఈ మస్జిద్ నిర్మాణముతో పాటు ప్రచారము కొరకు క్రొత్త మార్గములను అన్వేషించవలెను. ముహమ్మదీయ మసీహ్ నిదర్శనములను ప్రపంచమునకు అందించవలెను, గతము కంటే ఎక్కువ మన ఆచరణ, ఆధ్యాత్మిక స్థితిని మెరుగుపరచుకోవలెను.

అసలైన అఖండ విజయము మక్కా విజయము. మక్కా విజయము తర్వాత హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం, ఖులఫాయె రాషదీన్ లేదా తర్వాత ముస్లిములు ప్రచారమును నిలిపివేశారా, ఇస్లాం సందేశమును ప్రపంచ నలు మూలల వరకు అందించుటకు సాధ్యమైనంత వరకు కృషి చేయలేదా? యుద్ధములతో ప్రాంతాలను జయించలేదా? అవును యుద్ధములు కూడ సంభవించినవి. కాని మతమును వ్యాపింపజేయుటకు కాక హృదయములను జయించిరి. తద్వారా త్యాగములు సమర్పించు ప్రజలు తండోపతండాలుగా ఇస్లాంలో ప్రవేశించిరి. కావున వారి (అ) ద్వారా లభించిన విజయమును శాశ్వతమైనదిగా చేయుటకు ప్రచారము, దుఆలతో నిర్విరామంగా కృషి చేయవలసిన అవసరమున్నది.

ప్రళయ దినము వరకు ఈ ధర్మమును కొనసాగిస్తాను, దృఢత్వము కల్పిస్తాను, చివరి కాలములో మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్‌ను పంపిస్తానని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో అల్లాహ్ తఆలా వాగ్దానము చేసెను. అనంతరం వారిని పంపెను. వారు (అ) ప్రపంచమునకు తన రాక గురించి వార్తనందించిరి. వనరులు లేకున్నను యూరప్, అమెరికాతో పాటు ప్రపంచములోని అనేక దేశములకు వారి (అ) సందేశము అందెను. ఇలాగే డూయి గురించి భవిష్యవాణి ఎంత గొప్పగా పూర్తి అయినదో మనము చూస్తున్నాము. వారి (అ) ద్వారా అల్లాహ్ తఆలా ఇస్లాం ద్వితీయ వైభవము కొరకు విత్తనము నాటెను. అదొక అద్భుతమైన రీతిలో ప్రపంచములో వ్యాపిస్తున్నది.

మనము మన జీవిత ఉద్దేశమును గుర్తించినప్పుడే నేడు ఈ మస్జిద్ ప్రారంభోత్సవము అద్భుతమని అనిపించబడును. అల్లాహ్ తఆలా ఆదేశములను పాటిస్తు, అతని కోరిక మేరకు వాటిని జనావాసాలుగా

మార్చడమే మన ఉద్దేశము. మనము ఈ గొప్ప విజయమును పురస్కరించుకొని జ్ఞాపకార్థముగా కేవలం ఒక్క మస్జిద్ నిర్మించి ఆనందించవలెనా! మనము హ|జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దుఆల ఫలములను తిన్నాము, తింటున్నాము. అల్లాహ్ తఆలాతో సంబంధమును ఏర్పరచు మార్గములలో నడవవలెనని వారు (అ) తన అనుచరులకు సూచించారు. మనము మసీహ్ మౌవూద్ జమాఅత్‌లో చేరినామని ప్రకటన చేస్తున్నందున ముహమ్మదీయ మసీహ్ పనిని దేశములోని నలు మూలల వరకు వ్యాపింపజేయుట నేడు మన కర్తవ్యము. దైవ ఏకత్వమును వారి ముందు నిరూపించవలెను. అల్లాహ్ తఆలాతో సంబంధమును ఏర్పరచుకొంటూ నిష్టాపరతలో ముందడుగు వేసినప్పుడే ఈ పని అగును.

హ|జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. మన జమాఅత్ కొరకు ప్రత్యేకంగా నిష్టాపరత అవసరమున్నది. ఎందుకనగా వారు ఒక అవతారపురుషుని అనుచరులని ప్రకటించుకుంటున్నారు. తద్వారా వారు ఎటువంటి, ఏ రకమైన కోపములు, కుట్రలు లేదా అన్యారాధనల లో నిమగ్నమై వున్నను, ప్రపంచములో లీనమై వున్నను ఈ ఆపదలన్నిటి నుండి మోక్షము పొందెదరు.

కావున తమ అంతర్గత పవిత్రత చాలా ముఖ్యము. ఈ అంతర్గత పవిత్రత ఏర్పడినప్పుడు నిష్టాపరత, దైవభీతి కలుగును. అప్పుడు సంకేతముల తర్వాత సంకేతములు వెలువడునట్లు ప్రపంచము తిలకించును. ఇదే క్రమంలో మరిన్ని విజయముల కొరకు మార్గములు తెరుచుకుంటూ పోవును. ఇన్‌షాఅల్లాహ్. ఇదే పరిస్థితిలో మనము అద్భుత విజయ వాస్తవమును చూచెదము. కనుక ఓ ముహమ్మదీయ మసీహ్ దాసులారా! ప్రతి విజయము మనలో ఒక విప్లవము సృష్టించునది కావలెను. నేటి రోజు మనలో, మన పిల్లలలో, మన తరాలలో కూడ ఆధ్యాత్మిక విప్లవము సృష్టించు రోజు అగునని ప్రతిజ్ఞ చేయండి. లేనిచో డూయీ మరణము లేదా ఈ నగర వాసులు దీని నామము తెలియని వలన మనకు ఏ ప్రయోజనము కలుగును. మనము వీరికి తెలిపినాము. అంతకుముందు వీరికి తెలియదు. ఈ అద్భుత విజయ భవిష్యవాణి పూర్తి అయినందుకు మనలో కూడ ఒక గొప్ప విప్లవము ఏర్పడినప్పుడు, మన మాతృ దేశస్తులు, ప్రపంచవాసులు కూడ హ|జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బానిసత్వము లో చేరినప్పడే, ప్రపంచము దైవ ఏకత్వమును విశ్వసించినప్పుడే అసలైన ప్రయోజనము కలుగును. ఇందుకు అన్ని రకాల త్యాగము కొరకు సిద్ధము కావలెను. అల్లాహ్ తఆలా మనకు, మన భావి తరాలకు కూడ ఈ స్థాయికి చేరుకొనుటకు అనుగ్రహించుగాక!

**అల్ హందులిల్లాహి నహ్‌మదుహు వనస్తఈనుహు వనస్తఘ్‌ఫిరుహు వ నూమిను బిహి వ నతవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్‌ఫుసినా వ మిన్ సయ్యిఆతి ఆమాలినా మఁయ్యహ్‌దిహిల్లాహు ఫలా ముజిల్లలహు వమఁయ్యుజ్‌లిల్‌హు ఫలా హాదియలహు వనష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వనష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహిమకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్‌సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్‌హా అనిల్ ఫహ్‌షాఇ వల్ మున్‌కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్. ఉజ్‌కురుల్లాహ యజ్‌కురుకుం వద్‌వూహు యస్తజిబ్‌లకుం వలజిక్‌రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*